ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రైతుల కంట నీరు : మాజీ జడ్పీటీసీ

హుజూర్ నగర్ మండలం అమరవరంలో దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న మాజీ జడ్పీటీసీ సైదిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

హుజూర్‌నగర్‌రూరల్, సెప్టెంబర్ 18 : పంటలకు సాగునీరు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కన్నీరు మిగిల్చిందని మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. మండలంలోని అమరవరంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి వరదకు దెబ్బతిన్న పంటలను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ముక్త్యాల బ్యాంచ్ కెనాల్‌కు పడిన గండిని పూడ్చడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అందువల్ల మేళ్ల చెర్వు, చింతలపాలెం, మఠంపల్లి మండలాల్లోని పొలాలు ఎండిపోయి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు నీళ్లు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు గుజ్జుల అంజిరెడ్డి, లింగారెడ్డి, నాయకులు రామ్‌రెడ్డి, నర్సిరెడ్డి, నాగిరెడ్డి, సైదులు, నాగయ్య, గోపయ్య పాల్గొన్నారు.

నిరుద్యోగ సమస్య పరిష్కరించాలి : బీఆర్ఎస్

నేరేడుచర్ల, సెప్టెంబర్ 18 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్య, ధరల నియంత్రణపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నర్సింహారావు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సమస్యలు విపరీతంగా పెరిగిపోయాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 100 రోజుల్లో అన్ని పథకాలను అమలు చేయాలని కోరారు.

మహాలక్ష్మి లబ్ధిదారులకు శాంక్షన్ కాపీలు అందజేత

మహాలక్ష్మీ పథకం లబ్ధిదారులకు శాంక్షన్ కాపీలను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కౌన్సిలర్లు

నేరేడుచర్ల, సెప్టెంబర్ 18 : మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్ శబ్సిడీ అర్హులకు మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ బుధవారం శాంక్షన్ కాపీలను అందజేశారు. కార్యక్రమంలో కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి, వైస్ చైర్పర్సన్ అలక సరిత, కౌన్సిలర్లు కొణతం చిన్నవెంకట్‌రెడ్డి, రణపంగ నాగయ్య, బాష, సాయిరాం, సరిత, లలిత, నాగవేణి, ఆర్పీలు, ప్రజలు తదితరులున్నారు.

నేడు రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష

కోదాడ/మఠంపల్లి/తిరుమలగిరి, సెప్టెంబర్ 18 : ఓటరు జాబితాపై గురువారం జాతీయ, ప్రాంతీయ పార్టీల మండలాధ్యక్షులకు మండలాల్లోని ఆయా మండల పరిషత్ కార్యాలయాల్లో సమావేశం నిర్వహించనున్నట్లు ప్రత్యేకాధికారి రామచంద్రరావు, ఎంపీడీఓలు శ్రీనివాస్, లాజర్ బుధవారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు. పార్టీల నాయకులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

గైనకాలజిస్ట్ పోస్టులను భర్తీ చేయాలి : నరేందర్‌గౌడ్

హుజూర్‌నగర్‌లో డీఎంహెచ్ఓ కోటాచలానికి వినతి పత్రం అందజేస్తున్న సోమగాని నరేందర్

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 18 : ప్రభుత్వ ఏరియా దవాఖానలో ఖాళీగా ఉన్న 4 గైనకాలజిస్ట్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఓయూ జేఏసీ నాయకుడు సోమగాని నరేందర్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం డీఎంహెచ్ఓకు వినతి పత్రం అందించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రజా కళాకారుడు నర్సయ్య, హైకోర్టు అడ్వకేట్ ఇస్లావత్ బాలాజి, శంకరయ్య పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న ప్రభుత్వం : బీజేపీ

కోదాడ, సెప్టెంబర్ 18 : ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేస్తున్నదని బీజేపీ కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ విమర్శించారు. సాగర్ కాల్వకు గండి పడి పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.50 వేలు పరిహారం ఇవ్వాలని బుధవారం ఆయన ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ సూర్యనారాయణకు వినతిపత్రం అందించారు. ధర్నాలో అక్కిరాజు యశ్వంత్, నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, శ్రీనివాస్‌రావు, రామారావు, కృష్ణప్రసాద్, వెంకటేశ్వర్‌రెడ్డి, జనార్దన్ పాల్గొన్నారు.

కుల గణాంకాలను చేపట్టాలి : బిషప్ ప్రభాకర్

మాట్లాడుతున్న బిషప్ దుర్గం ప్రభాకర్

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 18 : ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ క్రైస్తవుల గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేపట్టాలని రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ అన్నారు. బుధవారం స్థానిక బెతెస్థ మినిస్ట్రీస్‌లో ఏర్పాటు చేసిన పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కుల గణాంకాల విషయంలో త్వరలో సీఎం రేవంత్‌ను కలిసి వినతిపత్రం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్యాంప్రసాద్, ముల్లంగి జాకబ్‌రాజు, జలగం జేమ్స్, ఎలియారాజు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులతోనే సమస్యల పరిష్కారం : సీపీఎం

నేరేడుచర్ల, సెప్టెంబర్ 18 : మత తత్వ వాదులు, సామ్రాజ్య వాదులకు వ్యతిరేకంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులు రాజీలేని పోరాటం చేస్తారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొదమగుండ్ల నగేశ్ అన్నారు. మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలో బుధవారం నిర్వహించిన సీపీఎం శాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం పెంచికల్‌దిన్న గ్రామ శాఖ కార్యదర్శిగా అల్వాల శ్రీధర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, సీపీఎం మండల నాయకులు మర్రి నాగేశ్వర్‌రావు, నందమూరి బాబురావు, సుంకరి వెంకటేశ్వర్‌రావు, రాణమ్మ, రాములమ్మ, భిక్షం, సైదమ్మ, నారాయణరావు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

ఉండ్రుగొండ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, సెప్టెంబర్ 18 : ఎంతో చరిత్ర కలిగిన ఉండ్రుగొండ ఆలయ అభివృద్ధికి అందరి తోడ్పాటుతో ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బుధవారం ఉండ్రుగొండ అభివృద్ధి కమిటీ, లక్ష్మీ నరసింహస్వామి ఆలయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను ఉండ్రుగొండలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆలయ చరిత్రను పర్యాటకులకు తెలిసే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కొండపై ఉన్న చారిత్రాత్మక ప్రదేశాలతో పాటు ఆలయ పరిసర ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. ఉండ్రుగొండ చరిత్రను డాక్టర్ రామయ్య కలెక్టర్‌కు వివరించారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు మహేశ్వరం రవిచంద్ర, వి. రామ్మూర్తి, శ్రీరాములు, వెంకటేశ్వర్లు, కృష్ణమోహన్, సకిలం కృష్ణకుమార్ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

సూర్యాపేట అర్బన్ : ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం అందించే ఉచిత స్టడీ మెటీరియల్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం ఆయన మెటీరియల్స్ ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో డీఈఓ అశోక్, కో ఆర్డినేటర్ ఎర్రం శెట్టి రాంబాబు ఉన్నారు.

చేప పిల్లలు పెంచాలని తీర్మానం

నేరేడుచర్ల, సెప్టెంబర్ 18 : మండలంలోని పెంచికల్‌దిన్న చెరువులో సొసైటీ ఆధ్వర్యంలో చేప పిల్లల పెంపకం చేపట్టాలని సొసైటీ పాలక మండలి బుధవారం ఏకగ్రీవ తీర్మానం చేశారు. సొసైటీ కన్వీనర్ ఇంజమూరి వెంకటయ్య మాట్లాడుతూ మత్స్యకారులు సొంత ఖర్చులతో చేప పిల్లలను పోస్తున్నందున ప్రజలు అర్థం చేసుకొని చేపలు పట్టవద్దని కోరారు. చెరువులను లూటీ చేసి సొసైటీ సభ్యులపైన దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. సమావేశంలో సిరకొండ నాగయ్య, యడవల్లి చంద్రయ్య, సిద్దపంగ సోమయ్య, పెండెం రాములు, సిరికొండ మధు, యామగాని రాంబాబు, రాచూరి లక్ష్మయ్య, రామారావు, రవి, రాములు, దేవతయ్య, నాగయ్య ఉన్నారు.

చెక్కు అందిస్తున్న నాయకులు

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

నేరేడుచర్ల, సెప్టెంబర్ 18 : మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.1.53 లక్షల విలువ గల చెక్కులను బుధవారం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొణతం చిన్నవెంకట్‌రెడ్డి పంపిణీ చేశారు. ఎల్లబోయిన వెంకటి రూ.60వేలు, సోమనబోయిన పెద్ద నర్సయ్య రూ.60వేలు, షేక్. షమీ రూ.15వేలు, గాడుదల శోభకు రూ.18వేల చెక్కులు అందించారు.

20న వాహనాల వేలం

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 18 : పట్టణ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను ఈ నెల 20వ తేదీన జిల్లా అధికారి ఆర్ లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ నాగార్జునరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవసరమున్న వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రకృతి వ్యవసాయంతో భూసారం పెంపు : నరేశ్

నేరేడుచర్ల : దాచారం గ్రామంలో రైతులకు వివరిస్తున్న గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్తలు

నేరేడుచర్ల, సెప్టెంబర్ 18 : ప్రకృతి వ్యవసాయంతో భూసారం పెంపొందడంతో పాటు పంట దిగుబడి పెరుగుతుందని గడ్డిపల్లి కేవికే శాస్త్రవేత్త డి.నరేశ్ అన్నారు. మండలంలోని దాచారం గ్రామంలో బుధవారం రైతులకు ప్రకృతి వ్యవసాయంపై ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రసాయనిక ఎరువులతో సమానంగా తక్కువ ఖర్చుతో జీవ ఎరువుల ఉత్పత్తులు పని చేస్తాయన్నారు. ప్రస్తుతం రైతులు ఎరువులు, క్రిమి సంహారకాలు అధిక మొత్తంగాలో వాడటం వల్ల ఖర్చు పెరిగి ఆదాయం తగ్గుతుందన్నారు. కాబట్టి సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల ఖర్చు తగ్గి నేల ఆరోగ్యం పెంపొందుతుందన్నారు. సేంద్రీయ పంటలకు అధిక ధర పలుకుతుందన్నారు. మృతిక శాస్త్రవేత్త ఎ.కిరణ్ మాట్లాడుతూ పంట వేసే ముందు మట్టి నమూనాను పరీక్షించి అవసరమైన మోతాదులో ఎరువులు వాడుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతులు గొండేటి రామయ్య, పాపయ్య, వెంకట్‌రెడ్డి, వెంకన్న, శ్రవణ్ తదితరున్నారు.

భవన నిర్మాణ సంక్షేమ బోర్డును ప్రైవేటుకు అప్పగించొద్దని ధర్నా

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కార్మిక సంఘాల జేఏసీ నాయకులు

బొడ్రాయి బజార్, సెప్టెంబర్ 18 : భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించొద్దని కోరుతూ భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్తున్న కార్మికులను పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత ఏర్పడింది. ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షుడు గంట నాగయ్య, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్క సోమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 25లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు చెందే స్కీమ్‌లను ప్రైవేట్ కంపెనీలకు అప్పగించే చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు సైదులు, మల్లయ్య, లింగయ్య, ఉపేందర్, వేణు, వెంకన్న, మంజుల, పద్మ, జహంగీర్ పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను కాపాడుకుంటాం : వేణు

హుజూర్‌నగర్ : భవన నిర్మాణ కార్మికుల చట్టాలను కాపాడుకునేందుకు పోరాటాలకైనా సిద్ధమని ఆ సంఘ పట్టణాధ్యక్షుడు శీలం వేణు అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులు మళ్లింపును నిరసిస్తూ బుధవారం కలెక్టరేట్ ముట్టడికి ర్యాలీగా వెళ్లారు. కార్యక్రమంలో రాంబాబు, పద్మ, వీరస్వామి, సైదులు, రాజేశ్, నరసింహారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పెంచికల్ దిన్నె వైద్యురాలు బదిలీ

నేరేడుచర్ల, సెప్టెంబర్ 18 : మండలంలోని పెంచికల్‌దిన్నె పీహెచ్‌సీ వైద్యురాలు సీతామహాలక్ష్మిని మేళ్లచెర్వు పీహెచ్‌సీకి బదిలీ చేస్తూ డీఎంహెచ్ఓ కోటాచలం బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. నేరేడుచర్ల పీహెచ్‌సీలో 2వ డాక్టర్‌గా పని చేస్తున్న సౌమ్య శ్రీకి పెంచికల్ దిన్నె వైద్యాధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు.

వేధింపులపై ఫిర్యాదు చేయండి : ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 18 : మహిళలను వేధింపులకు గురిచేస్తే నిర్భయంగా ఫిర్యాదు చేయాలని ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. విద్యార్థినులు, మహిళల రక్షణ కోసం షీటీమ్ పని చేస్తుందని గుర్తు చేశారు. రద్దీ ప్రాంతాలు, కళాశాలలు, బస్టాండ్ ఏరియాల్లో షీటీమ్ సంచరిస్తూ వేధింపులకు పాల్పడుతున్న ఆకతాయిలను గుర్తించి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని స్పాట్‌లోనే కౌన్సిలింగ్ ఇచ్చి కేసులు పెడుతున్నామని పేర్కొన్నారు. కోదాడ సబ్ డివిజన్‌లో గత నెలలో షీటీమ్ కార్యాలయం ప్రారంభించి 23 కౌన్సిలింగ్‌లు, 15 అవగాహన కార్యక్రమాలు, 25 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గత నెల రోజుల్లో 42 మందికి కౌన్సిలింగ్, 28అవగాహన సదస్సులు, 13 ఫిర్యాదులు స్వీకరించి 45 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఎవరైనా వేధింపులకు గురిచేస్తే హెల్ప్‌లైన్ 87126 86056 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి : ఎంఈఓ

మండల స్థాయి క్రీడలను ప్రారంభిస్తున్న ఎంఈఓ లింగయ్య

తుంగతుర్తి, సెప్టెంబర్ 18 : విద్యార్థుల చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంఈఓ బోయిని లింగయ్య యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో మండల స్థాయి అండర్-14, అండర్-17 ఖోఖో, వాలీబాల్, కబడ్డీ క్రీడలను బుధవారం ప్రారంభించి మాట్లాడారు. మండల స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జిల్లా స్థాయిలో జరిగే క్రీడా పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ప్రవీణ్ కుమార్, క్రీడల కన్వీనర్ పీడీ కొండగడుపుల యాకయ్య, పీఈటీలు యాదయ్య, అంబేద్కర్, కార్తీక్‌రెడ్డి, శ్రీనివాస్, మహేశ్, సంతోశ్, వంశీకృష్ణ పాల్గొన్నారు.

అనుమానంతోనే యువకుడి హత్య

- నాగారం హత్య కేసు మిస్టరీ ఛేదన
- ఆరుగురి అరెస్టు, రిమాండ్ : డీఎస్పీ రవి

కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రవి

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 18 : ఈ నెల 10న నాగారం మండలం డి.కొత్తపల్లి వద్ద జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించి ఆరుగురిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ రవి తెలిపారు. పట్టణ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. భార్యతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడనే అనుమానంతోనే ఈ హత్య చేసినట్లు పేర్కొన్నారు. తిరుమలగిరి పట్టణం అంబేద్కర్‌నగర్‌కు చెందిన పత్తేపురం విజయ్ చేపల వ్యాపారం చేస్తుంటాడు. ఆయనకు ఆరేండ్ల కింద జనగాం జిల్లా దేవరుప్పల మండలం గొల్లపల్లికి చెందిన మేనమామ కుమార్తె సుమలతతో వివాహం జరగ్గా కుమార్తె ఉంది. ఇదిలా ఉండగా ఇటీవల సుమలత ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, సర్టిఫికెట్స్, భూమి పట్టా పాస్‌పుస్తకాలు తీసుకొని పుట్టింటికి వెళ్లి తిరిగి భర్త వద్దకు రావడం లేదు. దీంతో అనుమానం పెంచుకున్న విజయ్‌కు.. ఆయన తల్లిదండ్రులు సుమలత ప్రవర్తన గురించి చెప్పిన మాటలు మరింత బలాన్ని చేకూర్చాయి. భార్యకు తిరుమలగిరి పట్టణం అంబేద్కర్‌నగర్‌కు చెందిన కారు డ్రైవర్ వనగండ్ల కిరణ్‌కుమార్‌తో అక్రమ సంబంధం ఉందని అనుమాన పడ్డాడు. ఎలాగైనా కిరణ్‌ను అంతం చేయాలని తల్లిదండ్రులు యాదగిరి, ఎల్లమ్మ, అతడి బావ, నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం బొప్పారానికి చెందిన దుర్గం సైదులు, దుర్గం బాబు, శాలిగౌరారం మండలం మాధారానికి చెందిన మామిడి ఎల్లయ్య, నాగారం మండలం మాచిరెడ్డిపల్లికి చెందిన వడ్డె పున్నం, యాదాద్రి జిల్లా అడ్డగూడూరు మండలం కాంచనపల్లికి ఎడ్ల చంద్రశేఖర్‌తో కలిసి ప్లాన్ చేశాడు. ఈ నేపథ్యంలో ఈ నెల 10న కిరణ్ కుమార్ తన బైక్‌పై తిరుమలగిరి ప్రధాన రహదారి వద్దకు రాగానే పథకం ప్రకారం అద్దెకు తెచ్చిన కారుతో కిరణ్ బైక్‌ను ఢీ కొట్టారు. వెంటనే విజయ్ కత్తితో దాడి చేస్తుండగా కిరణ్ కేకలు వేశాడు. దీంతో నిందితులంతా కలిసి కిరణ్‌ను కారులో ఎక్కించుకొని నాగారం మండలం డి.కొత్తపల్లి వద్ద ఉన్న ఎస్సారెస్పీ కాల్వ వద్దకు తీసుకెళ్లారు. పున్నం, చంద్రశేఖర్, ఎల్లయ్య కిరణ్‌ను పట్టుకోగా.. విజయ్ కత్తితో గొంతుపై నరికి హతమార్చాడు. అనంతరం పరారీలో ఉన్న నిందితులను ఈ నెల 17న రాత్రి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ఒక కారు, నాలుగు కత్తులు, నాలుగు బైక్‌లు, 8 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు. విజయ్ తల్లిదండ్రులు ఎల్లమ్మ, యాదగిరి ప్రస్తుతం పరారీలో ఉన్నారని డీఎస్పీ రవి తెలిపారు. సమావేశంలో నాగారం సీఐ రఘువీర్‌రెడ్డి, నాగారం, తిరుమలగిరి ఎస్ఐలు ఐలయ్య, సురేశ్, సిబ్బంది ఉన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

చివ్వెంల, సెప్టెంబర్ 18 : మండల పరిధిలోని ఐలాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు నక్క వీరస్వామి (60) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధీర్‌రావు బుధవారం వీరస్వామి చిత్రపటానికి నివాళులర్పించి మృతుడి కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. ఆయన వెంట పీఏసీఎస్ వైస్‌చైర్మన్ సైదులు, సీఈఓ శ్రీనివాస్, కృష్ణారెడ్డి, సలీమ్, శ్రీను ఉన్నారు.

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

పాలకవీడు, సెప్టెంబర్ 18 : మండలంలోని చెర్వుతండా గ్రామంలో దక్కన్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సీజీఎం నాగమల్లేశ్వర్‌రావు బుధవారం శంకుస్థాపన చేశారు. నాయకులు సుబ్బారావు, వెంకటి, సైదానాయక్, కృష్ణనాయక్ పాల్గొన్నారను.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : డాక్టర్ ఆశ్రితారెడ్డి

నూతనకల్, సెప్టెంబర్ 18 : ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త పాటించాలని మండల వైద్యాధికారి ఆశ్రితరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు తారమ్మ, మాణిక్యమ్మ, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, అనుముల రవీందర్, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

పారిశుధ్యంపై అవగాహన

మద్దిరాల/పాలకవీడు సెప్టెంబర్ 18 : మద్దిరాల మండలంలోని ముకుందాపురం, చందుపట్ల పాఠశాలల్లో విద్యార్థులకు పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యాస రచన, చిత్రలేఖనం, పోటీలు నిర్వహించగా ఎంపీడీఓ సత్య నారాయణరెడ్డి పరిశీలకుడిగా వ్యవహరించారు. అదే విధంగా పాలకవీడు మండల కేంద్రంలో స్వచ్ఛత కారయక్రమంలో ఎంపీడీఓ జి.లక్ష్మి హాజరై అవగాహన కల్పించారు.

సరైన పౌష్టికాహారంతోనే ఆరోగ్యం : నరసింహారావు

చిలుకూరు, సెప్టెంబర్ 18 : సరైన పౌష్టికాహారంతోనే ఆరోగ్యం అని జిల్లా వెల్ఫేర్ అధికారి నరసింహారావు, సీడీపీఓ వెంకటలక్ష్మీ అన్నారు. చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామంలో బుధవారం పౌష్టికాహారం వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో డీటీ కరుణ శ్రీ, డాక్టర్ ప్రియాంక పాల్గొన్నారు.

కోదాడ : మండలంలోని నల్లబండగూడెం అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ్ మాసోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓ పారిజాతం, సూపర్ వైజర్లు రమణ, ఫరీద్, హెల్త్ డిపార్ట్‌మెంట్ అధికారులు, డాక్టర్ పరమేశ్వరి, సూపర్ వైజర్, అనంతలక్ష్మి, ఉమ, అంగన్‌వాడీ టీచర్లు, మమత, ఉమ, సుప్రియ పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవంలో టీచర్లు వీరజానకి, సోమమ్మ, ధనమ్మ, వి.రాములమ్మ, కే.కృష్ణవేణి, ఆర్.రమణ పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండల పరిధిలోని తొండ గ్రామ పంచాయతీలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ మాసం నిర్వహించారు. తుంగతుర్తి సీడీపీఓ శ్రీజ, సూపర్‌వైజర్లు కందుకూరి మంగమ్మ, ఖైరున్నీసా, టీచర్లు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంలోని ఐఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో పౌష్టికాహారంపై అవగహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీవాణి, ఎంపీడీఓ సునీత, మండల వైద్యాధికారి ఆశ్రితరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజులత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.


నూతనకల్ మాట్లాడుతున్న సీడీపీఓ శ్రీవాణి

తిరుమలగిరి : తొండ గ్రామ పంచాయతీలో..

గణపతి శోభాయాత్ర

మేళ్లచెర్వు, సెప్టెంబర్ 18 : మండల కేంద్రంలో 11 రోజులు పూజలందుకున్న గణపతి శోభాయాత్ర బుధవారం ఘనంగా జరిపారు. మేళతాళాలు, కోలాటాల నడుమ వినాయకుణ్ణి కృష్ణానదిలో నిమజ్జనం చేశారు.

మోతె : మండలంలోని రాఘవపురం ఎక్స్ రోడ్డులో ప్రతిష్ఠించిన గణేశ్ విగ్రహ నిమజ్జనాన్ని బుధవారం నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పచ్చిపాల వేణుయాదవ్-ఉమ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు మండవ రాము, పజ్జూరి నాగరాజు, బొడ్డు వెంకట్, కార్మికుల రవి, కుంచం నవీన్, మధు, సంతోశ్, సాయి, చందు పాల్గొన్నారు.

మేళ్లచెర్వులో నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు

మోతె : నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పచ్చిపాల వేణుయాదవ్

బొడ్రాయిబజార్ : పట్టణంలోని 16, 14వ వార్డుల్లో కౌన్సిలర్ ఎస్.కె.జహీర్, నాయకులు పంతంగి దశరథ, కొండపల్లి దిలీప్‌రెడ్డి నిమజ్జన పూజల్లో పాల్గొని లడ్డూ వేలం నిర్వహించారు. 14వ వార్డులో గణేశ్ విగ్రహం వద్ద 20కిలోల లడ్డూను ప్రజలకు ప్రసాదంగా పంపిణీ చేశారు. 16వ వార్డు జాకీర్ హుస్సేన్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద 51కిలోల లడ్డూను భగత్‌సింగ్ నగర్‌కు చెందిన వాసంశెట్టి వెంకటేశ్వర్లు రూ.40,116లకు దక్కించుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో ఏర్పాటు చేసిన గణేశ్‌ను బుధవారం నిమజ్జనం చేశారు. శోభాయాత్రలో విద్యార్థులు వినూత్నంగా యువత మత్తుకు బానిసైతే జీవితానికి విపత్తు అనే ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం బత్తిని నగేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ జాంబవంత యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ విగ్రహాన్ని బుధవారం నిమజ్జనం చేశారు. కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంలోని స్వయంభు శంభులింగేశ్వర స్వామి చెరువులో బుధవారం గణేశ్ నిమజ్జనం చేశారు.

నూతనకల్‌లో నిమజ్జనానికి తరలిన భారీ గణపతి

లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకోవాలి : ఎస్ఐ నరేశ్

గరిడేపల్లి, సెప్టెంబర్ 18 : ఈ నెల 28న నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని ఎస్ఐ చలికంటి నరేశ్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వివరాలకు కోర్టు డ్యూటీ ఆఫీసర్ పీసీ-2367 విద్యాసాగర్ ఫోన్ 83099 84536 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

28న ప్రత్యేక లోక్ అదాలత్ : ఎస్ఐ సైదిరెడ్డి

చింతలపాలెం, సెప్టెంబర్ 18 : ఈ నెల 28న ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమాన్ని అన్ని కోర్టుల్లో నిర్వహిస్తారని ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు. వివరాలకు కోర్టు డ్యూటీ ఆఫీసర్ పీసీ -3111 నాగిరెడ్డి సెల్ 99126 86008నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

సీఎం రేవంత్‌ను కలిసిన రచయిత వేణుగోపాల్‌రెడ్డి

మఠంపల్లి, సెప్టెంబర్ 18 : మండల కేంద్రానికి చెందిన వ్యక్తిత్వ వికాస నిపుణుడు, మైండ్ పవర్‌లో ప్రపంచ రికార్డు గ్రహీత, రచయిత తాటికొండ వేణుగోపాల్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ రచయిత విజయార్కెతో కలిసి రాసిన పీస్ ఆఫ్ మైండ్, బీ కాన్ఫిడెంట్, బీ పాజిటివ్ పుస్తకాలను సీఎంకు అందిజేసినట్లు తెలిపారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

నేరేడుచర్ల, సెప్టెంబర్ 18 : మండలంలోని జానల్‌దిన్న గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం షేక్. మౌలానాకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నిత్యావసర సరుకులు అందించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, విశ్వనాథం, నవీన్, నాగార్జున, తదితరులు ఉన్నారు.